


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

01 మార్చి ,2025 శనివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


### టైలర్స్‌డే సందర్భంగా

# జెండ ఆవిష్కరణ ఉత్సవం

◆ జెండా ఆవిష్కరించిన నేరేడుచర్ల పట్టణ టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చాంద్ పాష( సికేరా టైలర్స్)



**నేరేడుచర్ల నవభూమి :** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల కేంద్రంలో టైలర్స్ డే ఆనందోత్సవాలతో జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న టైలర్స్ మరియు వర్కర్లు కలిసి జండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో భాగంగా టైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రెడీమేడ్ ఫ్యాషన్ రంగం తో పదేళ్లుగా టైలరింగ్ వృత్తి కుదేలైంది అన్నారు. టైలరింగ్ వృత్తిలో. రెడీమేడ్ దుస్తుల రాకతో టైలరింగ్ వృత్తి దారుణమైంది టైలర్లను ఆదుకునేందుకు ప్రభుత్వం సహకరించాలి అని అన్నారు .రెడీమేడ్ ఫ్యాషన్ తో కుదేలవుతున్న "టైలర్స్"పల్లెల్లో ఆగిన కుట్టు మిషన్ల 'చప్పుళ్ళు"50 ఏళ్లు దాటిన టైలర్లకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చిరిగిన దుస్తులకు కుట్టేస్తున్నట్టుగా ఉందని ఆవేదన. ఎంత సౌష్టవ మైన శరీరం ఉన్న అందుకు తగ్గట్టుగా వస్త్రాదరణ ఉంటేనే అందం మరింత కాంతివంతం అవుతుంది. వస్త్రధారణ ఆకట్టుకునేలా ఉండేందుకు వస్త్రాల రంగు నాణ్యత ఒకటే సరిపోదు వ్యక్తికి అందం వచ్చేలా కుట్టగలిగే వృత్తి నైపుణ్యం ఉన్న టైలర్ తోనే అది సాధ్యం. అయితే రెడీమేడ్ ప్రపంచం అన్ని రంగాల వృత్తులతో పాటు టైలరింగ్ వృత్తిపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. 30 ఏళ్ల కిందట దర్జాగా బతికిన దర్జీలు ఇప్పుడు దినదిన గండం గా బతికిడుస్తున్నారు . ఫ్యాషన్ రంగం ప్రభావంతో కొత్త దుస్తులు కుట్టించుకునే వారి సంఖ్య నానాటికి తగ్గిపోతుంది. ఉపాధి కొరపడి దానం యొక్క ని సూదులుగా టైలర్ వృత్తి చేరుకుంటుంది. వారి పరిస్థితి ఓ వృద్ధ టైలర్ మాటల్లో చిరిగిన బట్టలకు కుట్లు వేస్తున్నట్టుగా మారిందని ఆవేదనకు అద్ధం పడుతుంది ఇదిలా ఉంటే లేడీస్ టైలర్ల పై రెడీమేడ్ ప్రభావం అంతగా లేదు జాతీయ టైలర్ ల దినోత్సవం సందర్భంగా ట్రైలర్ వృత్తిదారుల జీవన చిత్రంరెడీమేడ్ ఫ్యాషన్ రంగంలో పదేళ్లుగా టైలరింగ్ వృత్తి కుదేలైంది. ఒకప్పుడు ప్రతి గ్రామంలో కుట్టుమిషన్లు చప్పుడు వినిపించేది ఆన్లైన్ షాపింగ్ వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడంతో టైలరింగ్ వృత్తికి ఉపాధి కొరపడుతూ వస్తోంది ఆన్లైన్లో ఆర్డర్ చేయడం అవి నచ్చకపోతే వాటిని మార్చి మరో జతను ఎంపిక చేసుకునే విసులుబాటు ఉండడంతో చాలామంది యువత ఆన్లైన్ షాపింగ్ పై ఆసక్తి చూపుతున్నారు ఒకవేళ నీరుగా చూసి కొనుక్కోవాలని అనుకుంటే ఆఫర్లతో అదరగొట్టే రెడీమేడ్ దుకాణాల్లోకి వెళ్తున్నారు ఒకప్పుడు దుస్తులను నాణ్యత చూసి నాలుగేళ్లు మన్నేవాటిని అది పెద్దలు దగ్గరుండి పిల్లలకు కొనిచ్చేవారు కానీ నేడు పిల్లలే ఆన్లైన్ షాపింగ్ తో నచ్చిన రంగులో దుస్తులు కొనడంతో దుస్తులు కుట్టించుకునే వారి సంఖ్య పడిపోతూ వస్తుంది.టైలర్ లను ఆరోగ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి 50 ఏళ్లు వయసు వచ్చే సరికి ప్రధానంగా కంటి సమస్యలు వచ్చి కనీసం సూదిలో దారం కూడా ఎక్కించలేని పరిస్థితి ఏర్పడుతోంది బట్టలను సైదులవారీగా కట్ చేసేందుకు అదేపనిగా గంటల తరబడి నిలబడుతుండడంతో కొందరు వెరికోస్ బారిన పడుతున్నారు దుస్తులను పుట్టే క్రమంలో నడుమంచలేక నడుం నొప్పి కాళ్ల నొప్పి ట్రైలర్లను ఆరోగ్యపరంగా బాధిస్తున్నాయి.టైలరింగ్ వృత్తిలో 30 ఏళ్లుగా ఉన్న గతంలో ప్రతిరోజు కొత్త దుస్తులను కుట్టేందుకు చేతినిండా పని ఉండేది. రెడీమేడ్ డ్రస్సుల రాకతో పదేళ్లుగా మాకు డిమాండ్ తగ్గింది సెటర్లకు అద్దె కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నాం గట్టు పరిస్థితిని అనుభవిస్తున్నాం నేను చిన్నతనంలో తుల బంగారం సమర్పించుకొని వృత్తి శిక్షణ తీసుకున్న ఇప్పుడు ఉచితంగా నేర్పిస్తామన్న ఆసక్తి చూపేవారు లేరు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదు ట్రైలర్ అంటే పిల్లను ఇచ్చే పరిస్థితి లేదు ఇతర కుల వృత్తిదారులకు ఇచ్చినట్టే 50 ఏళ్లు దాటిన ప్రతి టైలర్ కు ఆసరాపించనివ్వాలి.ఉచిత విద్యుత్ తో పాటు ప్రభుత్వం సహకరించాలి రెడీమేడ్ దుస్తుల రాకతో టైలరింగ్ వృత్తి దారుణమైంది టైలర్ లను ఆదుకునేందుకు ప్రభుత్వం సహకరించాలి చేతినిండా కొట్టు పని లేకున్నా కేవలం కుల వృత్తి పైన అభిమానంతోనే కొనసాగుతున్నాం అదేవిధంగా ప్రతి టైలర్ దుకాణానికి నాయి బ్రాహ్మణులు రజకులకు ఇచ్చినట్లుగానే 200 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందజేయాలి స్కూల్ యూనిఫామ్ లను కొట్టే అవకాశం కల్పించాలి . దయచేసి మా యొక్క సమస్యల్ని పరిష్కరించాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టైలరింగ్ అసోసియేషన్ సభ్యులు నేరేడుచర్ల.



# మంత్రి పదవులకే మచ్చ తెచ్చేలా వ్యవహారశైలి



**నల్లగొండ-నవభూమి :** 'ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిన నాటి నుంచి అక్కడికి వెళ్తున్న మంత్రుల తీరు జోకర్లను తలపిస్తుంది. మంత్రుల తీరు అక్కడ ఏ రకంగా ఉందో అందరూ గమనిస్తున్నారు. 8మంది కార్మికులు అందులో చిక్కుకుని వాళ్ల కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉంటే మంత్రుల మాటలు సోయిలేకుండా ఉన్నాయి.ఆ కుటుంబాలకు ఓదార్పునిచ్చేలా కాకుండా మరింత క్షోభకు గురిచేసేలా ఉన్నాయి. అక్కడికి పద్ధతి లేకుండా వెళ్లడం.. సరైన కండిషన్‌లో లేకపోవడం.. వాళ్ల వ్యక్తిగత బలహీనతలను అక్కడ బహిర్గతం చేసుకుంటున్నరు. గోడకు చెవులు పెట్టి వినడం.. సెల్ సిగ్నల్ కలుస్తుందని చెప్పడం.. వాటర్ నీళ్లు కలుస్తున్నాయని చెప్పడం.. ఇంత గలీజుగా ఓ మంత్రి వ్యవహార శైలి ఉంది. మంత్రి పదవికే మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తుండడం చాలా దారుణం' అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.కేసీఆర్ నాయకత్వంలో ఉన్న తెలంగాణకు ఇవ్వాళ కాంగ్రెస్ నాయకుల చేతిలో ఉన్న తెలంగాణకు ఎంత తేడా ఉందనేది దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. జాతీయంగా అంతర్జాతీయంగా తెలంగాణ పరువు తీసేలా కొం దరు మంత్రులు వ్యవహరిస్తున్నారని, ఇటువంటి వారిపై క్యాబినెట్‌లో సమీక్షించుకుని వారిని మం త్రి పదవుల్లో ఉంచాలో వద్దో ప్రభుత్వం తేల్చుకోవాలని హితవు పలికారు. ఎల్ఎల్‌బీసీ సొరంగమా ర్గం సందర్శనకు వెళ్తున్న సందర్భంగా గురువారం ఆయన నల్లగొండలో మీడియాతో మాట్లాడారు.టన్నెల్ టెక్నాలజీతో నల్లగొండకు ద్రోహం బీఆర్ఎస్ హయాంలో 2019 నుంచి ఐదేండ్ల పాటు దీని పనులు ముందుకు కొనసాగించకపోవడానికి శ్రీశైలం నుంచి వచ్చే నీటి ఊటనే ప్రధాన కారణమని, ప్రతి నెలా కోటిన్నరకు పైగా నీటిని తోడడానికే ఖర్చు చేశామని జగదీశ్‌రెడ్డి తెలిపారు. దీని కోసం కరెంటు కోతలు లేకుండా సంబంధిత శాఖ మంత్రిగా తానే స్వయంగా పర్యవేక్షించానని, తాము చేసిన ప్రయత్నాలు ఐదేండ్లల్లో ఏ విధంగానూ ముందుకు సాగలేదని ఆయన స్పష్టం చేశారు.సొరంగ మార్గం తవ్వడానికి వాడుతున్న టెక్నాలజీనే అత్యంత దుర్మార్గమైందని, ఆనాడే ఆ టెక్నాలజీపై అభ్యంతరం వ్యక్తం చేశామని గుర్తు చేశారు. సొరంగమార్గం పేరుతో నల్లగొండకు ద్రోహం చేయడమే తప్ప ఇది పూర్తి చేయడం కోసం పెట్టిన ప్రాజెక్టు కాదని చెప్పామన్నారు. కేవలం నల్లగొండ జిల్లా ప్రజలను మోసం చేయడం కోసమే ఆనాటి జిల్లా కాంగ్రెస్ పెద్దల సహకారంతో సమైక్య పాలకులు చేసిన కుట్రలో భాగమే సంక్లిష్టమైన సొరంగ మార్గమని స్పష్టం చేశారు. ఇవ్వాళ జరుగుతుంది కూడా అదేనంటూ ప్రధాన ప్రతిపక్షంగా దీనిపై ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. నిర్మాణాత్మకమైన పాత్ర ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం దుర్ఘటన దురదుష్టకరమని, జరిగిన ఘటనపై అనుమానులు ఉన్నప్పటికీ ఎనిమిది మంది కార్మికులు చిక్కుకుపోవడం తీవ్ర విచారకరమని జగదీశ్‌రెడ్డి అన్నారు. కార్మికులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారైనా తెలంగాణ అభివృద్ధిలో భాగమై పనిచేస్తున్నారని, వారి ప్రాణాలను కూడా చాలా విలువైనవి చెప్పారు. ఇదే విషయమై గత వారం రోజులుగా ప్రధాన ప్రతిపక్షంగా అక్కడికి వెళ్తే సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తున్నారన్న విమర్శలు వచ్చే అవకాశం ఉండడంతో తాము దూరంగా ఉన్నట్లు చెప్పారు.కానీ ప్రభుత్వం, మంత్రులు వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకు గురిచేస్తుందని, ఇలాంటి సమయంలో ప్రధాన ప్రతిపక్షంగా తమ బాధ్యతను నిర్వర్తించేందుకే టన్నెల్ సందర్శనకు వెళ్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు జరుగుతున్న సహాయ చర్యలను పరిశీలిస్తూ.. ప్రధాన ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సూచనలు ప్రభుత్వానికి చేయడానికే వెళ్తున్నట్లు వివరించారు. తమ సందర్శనతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఎలాంటి ఆటంకం కలుగదని స్పష్టం చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, నాయకులు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, సూదిని నరేందర్‌రెడ్డి, మారగోని గణేశ్, రావుల శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## కన్నుల పండగగా నల్ల వీరభద్ర స్వామి రథోత్సవం

### రథోత్సవంలో పాల్గొన్న 101 యూత్ సభ్యులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 28** :భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని 101 యూత్ నల్ల వీరభద్ర స్వామి దేవాలయంలో రథోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథాన్ని పూలతో అలంకరించి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి మేళతాళ మృగంధ వాయిద్యాల మధ్య నగరపురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రజలు మంగళ నిరాజనాలతో హారతులు పట్టారు. ఈ సందర్భంగా దేవాలయంలో నక్క శ్రీనివాస్ ,శివ ఆధ్వర్యంలో మహా అన్నదానాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వంగూరు బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు చేరాల సుధీర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వంగూరు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి చేరాల లింగస్వామి ,కోశాధికారి శివశంకర్, క్రీడల కార్యదర్శి దొడ్డమోని దినేష్, మాజీ అధ్యక్షులు వంగూరి క్రాంతి, పుప్పాల రవి, చేరాల నవీన్, కట్కూరి లింగస్వామి గౌరవ సభ్యులు రాము, శ్రీకాంత్, కిరణ్ ,నరేష్ ,వంశి, శేఖర్, అనిల్, ప్రవీణ్ ,తదితరులు ఉన్నారు.

## 9వ వివాహ వార్షికోత్సవం వేడుకలు





**పెన్ పహాడ్, ఫిబ్రవరి 28( నవభూమి ) :** మండల పరిధిలోని నాగులపాడు గ్రామానికి చెందిన బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్నవారికి చేయూత అందిస్తున్న మండల యువ కాంగ్రెస్ నాయకుడు ఒగ్గు సైదులు- పుష్పలత 9వ వివాహ వార్షికోత్సవ వేడుకలను గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి వివాహ ది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ జంటను పుష్పగుచ్చం, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ శంకరమద్ది సుధీర్ రెడ్డి, నారాయణ కృష్ణారెడ్డి, ఏపూర్ నగేష్, నంద్యాల హరీష్ రెడ్డి, మీసాల ఇంద్రయ్య, శంకరమద్ది జగ్గారెడ్డి, గాజుల కిరణ్, మేడి కృష్ణ, రమేష్, పోగుల జానయ్య, కొండ నాగయ్య, గాజుల నాగయ్య, మీసాల వెంకన్న, మామిడి రమేష్, మామిడి నాగరాజు, ఒగ్గు వీతేష్ తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్‌డే సందర్భంగా జెండా ఆవిష్కరణ

◆ జెండా ఆవిష్కరించిన నేరేడుచర్ల పట్టణ టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చాంద్ పాష( సికేరా టైలర్స్)













**నేరేడుచర్ల-నవభూమి** :సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల కేంద్రంలో టైలర్స్ డే ఆనందోత్సవాలతో జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న టైలర్స్ మరియు వర్కర్లు కలిసి జండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో భాగంగా టైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రెడీమేడ్ ఫ్యాషన్ రంగం తో పదేళ్లుగా టైలరింగ్ వృత్తి కుదేలైంది అన్నారు. టైలరింగ్ వృత్తిలో. రెడీమేడ్ దుస్తుల రాకతో టైలరింగ్ వృత్తి దారుణమైంది టైలర్లను ఆదుకునేందుకు ప్రభుత్వం సహకరించాలి అని అన్నారు .రెడీమేడ్ ఫ్యాషన్ తో కుదేలవుతున్న "టైలర్స్".పల్లెల్లో ఆగిన కుట్టు మిషన్ల 'చప్పుళ్ళు"50 ఏళ్లు దాటిన టైలర్లకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చిరిగిన దుస్తులకు కుట్టేస్తున్నట్టుగా ఉందని ఆవేదన. ఎంత సౌష్టవ మైన శరీరం ఉన్న అందుకు తగ్గట్టుగా వస్త్రాదరణ ఉంటేనే అందం మరింత కాంతివంతం అవుతుంది. వస్త్రధారణ ఆకట్టుకునేలా ఉండేందుకు వస్త్రాల రంగు నాణ్యత ఒకటే సరిపోదు వ్యక్తికి అందం వచ్చేలా కుట్టగలిగే వృత్తి నైపుణ్యం ఉన్న టైలర్ తోనే అది సాధ్యం. అయితే రెడీమేడ్ ప్రపంచం అన్ని రంగాల వృత్తులతో పాటు టైలరింగ్ వృత్తిపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. 30 ఏళ్ల కిందట దర్జాగా బతికిన దర్జీలు ఇప్పుడు దినదిన గండం గా బతికిడు స్తున్నారు . ఫ్యాషన్ రంగం ప్రభావంతో కొత్త దుస్తులు కుట్టించుకునే వారి సంఖ్య నానాటికి తగ్గిపోతుంది. ఉపాధి కొరపడి దానం యొక్క ని సూదులుగా టైలర్ వృత్తి చేరుకుంటుంది. వారి పరిస్థితి ఓ వృద్ధ టైలర్ మాటల్లో చిరిగిన బట్టలకు కుట్లు వేస్తున్నట్టుగా మారిందని ఆవేదనకు అద్దం పడుతుంది ఇదిలా ఉంటే లేడీస్ టైలర్ల పై రెడీమేడ్ ప్రభావం అంతగా లేదు జాతీయ టైలర్ ల దినోత్సవం సందర్భంగా ట్రైలర్ వృత్తిదారుల జీవన చిత్రంరెడీమేడ్ ఫ్యాషన్ రంగంలో పదేళ్లుగా టైలరింగ్ వృత్తి కుదేలైంది. ఒకప్పుడు ప్రతి గ్రామంలో కుట్టుమిషన్లు చప్పుడు వినిపించేది ఆన్లైన్ షాపింగ్ వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడంతో టైలరింగ్ వృత్తికి ఉపాధి కొరపడుతూ వస్తోంది ఆన్లైన్లో ఆర్డర్ చేయడం అవి నచ్చకపోతే వాటిని మార్చి మరో జతను ఎంపిక చేసుకునే విసులుబాటు ఉండడంతో చాలామంది యువత ఆన్లైన్ షాపింగ్ పై ఆసక్తి చూపుతున్నారు ఒకవేళ నీరుగా చూసి కొనుక్కోవాలని అనుకుంటే ఆఫర్లతో అదరగొట్టే రెడీమేడ్ దుకాణాల్లోకి వెళు న్నారు ఒకప్పుడు దుస్తులను నాణ్యత చూసి నాలుగేళ్లు మన్నేవాటిని అది పెద్దలు దగ్గరుండి పిల్లలకు కొనిచ్చేవారు కానీ నేడు పిల్లలే ఆన్లైన్ షాపింగ్ తో నచ్చిన రంగులో దుస్తులు కొనడంతో దుస్తులు కుట్టించుకునే వారి సంఖ్య పడిపోతూ వస్తుంది.టైలర్ లను ఆరోగ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి 50 ఏళు వయసు వచ్చే సరికి ప్రధానంగా కంటి సమస్యలు వచ్చి కనీసం సూదిలో దారం కూడా ఎక్కించలేని పరిస్థితి ఏర్పడుతోంది బట్టలను సైదులవారీగా కట్ చేసేందుకు అదేపనిగా గంటల తరబడి నిలబడుతుండడంతో కొందరు వెరికోస్ బారిన పడుతున్నారు దుస్తులను పుట్టే క్రమంలో నడుమంచలేక నడుం నొప్పి కాళ్ల నొప్పి ట్రైలర్లను ఆరోగ్యపరంగా బాధిస్తున్నాయి.టైలరింగ్ వృత్తిలో 30 ఏళ్లుగా ఉన్న గతంలో ప్రతిరోజు కొత్త దుస్తులను కుట్టేందుకు చేతినిండా పని ఉండేది. రెడీమేడ్ డ్రస్సుల రాకతో పదేళ్లుగా మాకు డిమాండ్ తగ్గింది సెటర్లకు అద్దె కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నాం గట్టు పరిస్థితిని అనుభవిస్తున్నాం నేను చిన్నతనంలో తుల బంగారం సమర్పించుకొని వృత్తి శిక్షణ తీసుకున్న ఇప్పుడు ఉచితంగా నేర్పిస్తామన్న ఆసక్తి చూపేవారు లేరు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదు ట్రైలర్ అంటే పిల్లను ఇచ్చే పరిస్థితి లేదు ఇతర కుల వృత్తిదారులకు ఇచ్చినట్టే 50 ఏళ్లు దాటిన ప్రతి టైలర్ కు ఆసరాపించనివ్వాలి.ఉచిత విద్యుత్ తో పాటు ప్రభుత్వం సహకరించాలి రెడీమేడ్ దుస్తుల రాకతో టైలరింగ్ వృత్తి దారుణమైంది టైలర్ లను ఆదుకునేందుకు ప్రభుత్వం సహకరించాలి చేతినిండా కొట్టు పని లేకున్నా కేవలం కుల వృత్తి పైన అభిమానంతోనే కొనసాగుతున్నాం అదేవిధంగా ప్రతి టైలర్ దుకాణానికి నాయి బ్రాహ్మణులు రజకులకు ఇచ్చినట్లుగానే 200 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందజేయాలి స్కూల్ యూనిఫామ్ లను కొట్టే అవకాశం కల్పించాలి . దయచేసి మా యొక్క సమస్యల్ని పరిష్కరించాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టైలరింగ్ అసోసియేషన్ సభ్యులు నేరేడుచర్ల.

## అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా చూడాలి

**భూదాన్‌పోచంపల్లి-నవభూమి** :మునిసిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం ఆయన భూదాన్‌పోచంపల్లి మునిసిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలో ఉన్న పన్నుల వసూళ్లు ఇప్పటివరకు ఎంత పూర్తయ్యాయని కమిషనర్ అంజన్‌రెడ్డిని అడగ్గా, 49శాతం పూర్తయిందని తెలిపారు. పన్నుల వసూలు డిమాండ్ సమయానికి నోటీసులు జారీ చేస్తున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. వార్డు ఆఫీసర్లు ప్రతిరోజు ఎంత వసూలు చేస్తున్నారని, కలెక్షన్ చేసిన డబ్బును బ్యాంకులో జమ చేస్తున్నారా? లేదా? అని తెలుసుకుని ఎప్పటికప్పుడు బ్యాంకులో డబ్బులు జమచేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ మునిసిపాలిటీలో ఉందా? లేదా? అని అడిగారు. ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్త వేరు చేసి సేకరిస్తున్నారా? లేదా? అని అడిగారు. టీయూఎఫ్‌డీసీ పనులకు సంబంధించి పనులు ఎలా జరుగుతున్నాయని, పార్కు పనులు పూర్తి చేశారా? అని అడిగారు. పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలుపగా ఎస్‌ఈతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే రీటెండర్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉండకుండా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు, బిల్డింగ్ పర్మిషన్లు త్వరగా పూర్తి చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ప్రతీరోజు ఉదయం వార్డులలో శానిటేషన్



తప్పకుండా చేయాలని, వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది అందరూ వార్డుల్లో ఉండేవిధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దారు నాగేశ్వర్‌రావు, ఎంఆర్‌ఐ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు అందాలి

- రానున్న వేసవికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి
- ఉపాధి హామీలో లేబర్ మొబిలైజేషన్ ఎక్కువ ఉండేల చర్యలు తీసుకోవాలి
- అన్ని గ్రామ పంచాయతీ బోర్వెల్స్ వద్ద రీఛార్జ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**కోదాడ ఫిబ్రవరి 28 (నవభూమి ప్రతినిధి) :**కోదాడ డివిజన్లో ఏ ఒక్క ఇంటికి తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకిత భావంతో పనిచేయాలని, నీటి సరఫరా కోరకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. శుక్రవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో కోదాడ డివిజన్లో మంచినీటి సరఫరా పరిస్థితిపై ఎంపీడీవోలు ,ఎంపీఓవోలు, మున్సిపల్ కమిషనర్లు, రూరల్ వాటర్ సప్లై విభాగం ఈఈ, డిఇ లు, పంచాయతీ సెక్రటరీలు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు వేసవికాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితిలో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. కోదాడ డివిజన్లోని మండల,గ్రామాలవారిగా నీటి సరఫరా కొరకు పైపులైన్లు లీకేజీలు, మరమ్మత్తులు, సరఫరా సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలాలలో అలాగే మున్సిపాలిటీలలో బోర్ల పనితీరును పరిశీలించాలని తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన తర్వాతనే నీటి సరఫరా జరపాలని తెలిపారు. ప్రతి మండలంలోని నీటి నిల్వలను, గ్రామాల వారీగా ట్యాంకులు యొక్క కెపాసిటీని అందుతున్న సరఫరాను కలెక్టర్ పంచాయతి సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా వాటర్ సప్లై అన్ని గ్రామాలకు మున్సిపల్టీలకు అందాలని, నీటి పంపిణీ ఓచ్చార్స్ ద్వారా జరగాలి, క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలి, సరఫరాలో ఎక్కడ లోపం లేకుండా చివరి ఇంటి వరకు నిరందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే లోకల్ సోర్స్ ద్వారా త్రాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామాలలోని బోర్లను కూడా పరిశీలించి, వాటి నీటిని క్వాలిటీ చెక్ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీలో లేబర్ మొబిలైజేషన్ కోదాడ డివిజన్ చాలా తక్కువగా ఉందని, అన్ని గ్రామాలలో సుమారు 100 మంది కూలీలు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు గ్రామంలో జరిగే అన్ని పనులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని పంచాయతీలలో గల బోర్వెల్స్ వద్ద నేటిని వృధా కాకుండా, బోర్ వెల్స్ వద్ద రీఛార్జి స్ట్రక్చర్స్ ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలలో జర్మినేషన్ సరిగా కనిపించడం లేదని చలవ పందిళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంజిఎన్ఆర్జిఎస్ కింద చేపట్టిన సిసి రోడ్లు చేసేవారితో పంచాయతీ కార్యాలయాల్లో, అవసరమైన పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడం గొప్ప భాగ్యంగా భావించి పనిచేయాలని ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి మాత్రమే అందాలని రాష్ట్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సూర్యాపేట జిల్లా ముందుండాలని కలెక్టర్ తెలిపారు. మండలాలలో మోడల్ హౌస్ లో నిర్మాణం జరుగుతున్న వాటిని ఒకసారి అందరూ తప్పక పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో ,కుటుంబ బాధ్యత కూడా అంతే ముఖ్యమని, ఉద్యోగులందరూ తప్పక హెల్మెట్ వాడాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో వివి అప్పారావు, ఆర్డీవో సూర్యనారాయణ, మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులు శ్రీనివాస్, అరుణాకర్ రెడ్డి, డిపిఓ నారాయణరెడ్డి, డిఎల్పిఓ యాదయ్య, తాసిల్దార్ వాజిద్,కోదాడ మున్సిపాలిటీ కమిషనర్ రమాదేవి, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు









**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 28( నవభూమి) :**మండల పరిధిలోని అనాజపురం ఆదర్శ పాఠశాలలు శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు టాలెంట్ టెస్ట్ , సైన్స్ క్విజ్, సైన్స్ నమూనాల ప్రదర్శనలో పాల్గొన్నారు. సైన్స్ రంగోలిలో పీరియాడిక్ టేబుల్ అదే విధంగా వివిధ సైన్స్ నమూనాలను ముగ్గుల ద్వారా ప్రదర్శించారు ఉత్సవాలకు స్థానిక ఎస్సీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సైన్స్ ప్రాముఖ్యతను, సైన్స్ అభివృద్ధిలో విద్యార్థుల యొక్క పాత్రను తెలియజేశారు. కాలంతోపాటు మనం పరిగెత్తాలి లేకపోతే కాలం మనం పరిగెత్తిస్తుందని సూచించారు సైన్స్ అభివృద్ధిలో వివిధ శాస్త్రవేత్తల కృషిని వివరించారు అలాగే ప్రిన్సిపల్ కోడి లింగయ్య రామన్ ఎఫెక్ట్ కాంతి పరావర్తనం దానివల్ల ప్రకృతిలో జరిగే మార్పుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, జయంతి, అంజుమ్, గురుచరణ్, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేరా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**తిరుమలగిరి, నవభూమి, ఫిబ్రవరి 28, సూర్యాపేట జిల్లా:** తిరుమలగిరి ఎక్స్ రోడ్ లో విలియం హెూలే జయంతి సందర్భంగా మేరా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేరా సంఘం మండల అధ్యక్షుడు గూడూరు వెంకన్న మాట్లాడుతూ మేరా సంఘం వారికి ఉచిత కరెంటు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని డబల్ బెడ్రూం ఇండ్లను ఇవ్వాలని మేరా సంఘం పక్షమున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ రామగిరి సోమేశ్ తిరుమలగిరి మండల గౌరవాధ్యక్షులు రామగిరి ఉపేందర్ ప్రధాన కార్యదర్శి వాడపల్లి వెంకటేశ్వర్లు కీర్తి సీతారాములు కొండ సోమయ్య గూడూరు కృష్ణ మాడిశెట్టి అశోక్ సంఘ విజయ్ వెన్ను శ్రీనివాసులు గూడూరు కార్తీక్ కొత్తకొండ సుమన్ గూడూరు వెంకటేష్ గూడూరు సోమన్న తదితరులు పాల్గొన్నారు

## రబీ సీజన్ ధాన్యం కొనుగోలులో రైతులకు మేలు చేయాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 28:-** రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలులో రైతులకు మేలు కలిగేలా ధాన్యం కొనాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రైస్ మిలర్స్ తో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రానున్న రబీ సీజన్ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ప్రతీ ఒక్క రైస్ మిల్లర్ ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి, ఘంటా అశోక్ రెడ్డి, సభ్యులు, రైస్ మిలర్లు పాల్గొన్నారు.



## ఆత్మ రక్షణకు మహిళలు కరాటే నేర్చుకోవాలి

### షోటోకాన్ కరాటే అకాడమి వ్యవస్థాపకులు, సినీ నటుడు సుమన్



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 28:-** మహిళలపై రోజు రోజుకు పెరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాల దృష్ట్యా ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. శుక్రవారం స్థానిక మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఇంట్లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరాటెతో బలం, ధైర్యం వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో కరాటే ఒక గంట పాటు నేర్పే అవకాశం కల్పించాలని రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డిని కోరాల్సిందిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి విజ్ఞప్తి చేసినట్టు కోరుతామని ఆయన తెలిపారన్నారు. డ్రగ్స్ కు యువత బానిస కాకుండా చూడాలని ఇందుకు వారిని క్రీడలు, కరాటే తదితర అలవాటు చేయాలని ఆయన కోరారు. యువత దేశానికి సేవ చేసేలా తయారు కావాలని ఆయన కోరారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు ఎం.నర్సిరెడ్డి, గంధం రామకృష్ణ, గోదాల జానకిరామ్ రెడ్డి, పి.శరత్, కరాటే మాస్టర్స్ బూడిద సైదులు, రామకృష్ణ నాయక్ లు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

## పెన్‌పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ



**పెన్ పహాడ్,ఫిబ్రవరి 28( నవభూమి ) :** పెన్ పహాడ్ మండలంలోని అనంతారం గ్రామ శివారులో ని ఆవుల చెరువు వద్ద పేకాట అడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో పెన్ పహాడ్ ఎస్ ఐ కస్తల గోపి కృష్ణ పోలీస్ సిబ్బందితో శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు దాడి లోఆడుతున్న అనంతారం గ్రామానికి చెందిన నలుగురిని సింగరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఒక్కరిని పేకాట పేకాట ఆడుతున్న 5 గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 5000 రూపాయల నగదు ఐదు మోటార్ బైక్ లు ఐదు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు ఈ మేరకు నిందితులైన ఐదుగురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కాస్తా ల గోపి కృష్ణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వేతో అన్ని కులాలు? వర్గాలకు మేలు

## పట్టణం, మండలం సర్వేపై బిసి కమిషన్ సభ్యులు సురేందర్ సమీక్ష





**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 28:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన సమగ్ర కుటుంబ సర్వే కుల గణన వల్ల రానున్న కాలంలో అన్ని కులాలు, వర్గాలకు మేలు, న్యాయం జరగనున్నదని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రానున్న గ్రామపంచాయతీ, ఎంపీటిసి, జడ్పిటీసి, మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కులగణన దోహద పడుతుందని ఆయన తెలిపారు. కులగణన సర్వేలో వివరాలు సమర్పించని కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆన్ లైన్ లో గాని ప్రత్యక్షంగా వివరాలు సమర్పించేందుకు ఈ నెల 14 నుండి 28వరకు అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. బిసి కమిషన్ చైర్మన్ జిల్లా కేంద్రాలలో, సభ్యులు మున్సిపాలిటీలు, మండల పరిషత్ లలో సర్వే గురించి సమీక్షించారని ఆయన అన్నారు.మునిసిపాలిటీ, మండలం సర్వేపై సమీక్ష మిర్యాలగూడ మున్సిపల్ సమావేశం హాలులో జరిగిన సమావేశంలో సమగ్ర కుటుంబ, కులగణనపై బిసి కమిషన్ సభ్యులు సురేందర్ మున్సిపల్, మండల పరిషత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీలో 48 వార్డుల్లో చేసిన సర్వే వివరాలను మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ నివేదించారు. అదేవిధంగా మండల పరిషత్ సర్వే నివేదికను ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ వివరించారు. అదేవిధంగా సర్వే ఫామ్స్ భద్ర పరిచినట్టు తెలిపారు. సర్వే వల్ల కులధృవీకరణ, రేషన్ కార్డుల, ఆధార్ కార్డులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. సమావేశంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జి డిబిసిడబ్లు ఎండి.ఖాజా అలీ, తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఏబిసిడబ్లుఓ ఎస్తేరు, మున్సిపల్ డిఇఇ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. సురేందర్ ను జర్నలిస్టులు, బిసి సంఘాలు సన్మానించారు.

# యూరియా కోత.. రైతుకు వాత



**నల్లగొండ, ఫిబ్రవరి 27:** జిల్లాలో యూరియా కొరత వేధిస్తున్న నేపథ్యంలో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. మార్క్‌ఫెడ్ అధికార యంత్రాంగం ప్రధానంగా పీఏసీఎస్ చైర్మన్లతో ఏఆర్ఎస్‌కే, ఎఫ్‌పీఓలతో కుమ్మక్కై ప్రైవేటు ఫర్టిలైజర్లకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో సన్న, చిన్న కారు రైతులు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ పెట్టి కొనుగోలు చేయాల్సి వస్తున్నది. బిల్లులు మాత్రం ఏజెన్సీల పేర్లతోనే చేస్తూ వారికి కొంత వాటా ఇచ్చి మిగిలిన వాటా మార్క్‌ఫెడ్ యంత్రాంగం నొక్కేస్తుందట. ఒక్కో లారీకి రూ.10వేల నుంచి రూ.20వేల వరకు అధికారులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో ఇండెంట్ పెట్టే వ్యవసాయ అధికారులతోపాటు సంబంధిత సెక్షన్ అధికారి, ఏడీఏలకు సైతం వాటాలు అందుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఈ యాసంగి సీజన్‌లో వాతావరణ పరిస్థితుల కారణంగా అధికంగా యూరియా వాడాలని అధికారులే ప్రకటించిన నేపథ్యంలో రైతులు ఒక్కో ఎకరానికి రెండు బస్తాలకు బదులు నాలుగైదు బస్తాలు వేయడంతో డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు అనుగుణంగా యూరియా రాకపోవడంతో క్షేత్రస్థాయిలో, మార్క్‌ఫెడ్‌లో నిల్వలు నిండుకున్నాయి. పెరిగిన వాడకం.. తగ్గిన సరఫరా..జిల్లాలో వాతావరణ పరిస్థితుల కారణంగా యూరియా వాడకం పెరుగడం.. అవసరానికి తగిన యూరియా రాకపోవడం వల్ల ఈ కొరత ఏర్పడి బ్లాక్‌కు దారి తీసింది. ఈ సీజన్‌లో 5.10లక్షల ఎకరాల్లో వరి, 46వేల ఎకరాల్లో వేరుశనగ, కందులు, మిర్చితోపాటు 45వేల ఎకరాల్లో ఆయిల్ పామ్, బత్తాయి, నిమ్మ తోటలు సాగవుతున్నాయి. సుమారు ఆరు లక్షల ఎకరాలకు గానూ ఎకరాకు రెండు బస్తాలు(45 కేజీలు)చొప్పున సుమారు 70వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటి వరకు 80వేల మెట్రిక్ టన్నులు వచ్చింది. ఈ సారి వాతావరణ పరిస్థితుల కారణంగా వరి తల్లి వేరు త్వరగా ఈనటంతో పిల్ల వేరు ఈనటానికి మరో బస్తా లేదా రెండు బస్తాల యూరియా అధికంగా వేయాల్సి వచ్చింది. దాంతో ఆయకట్టు ఏరియాలో ఎకరాకు 4 నుంచి 5 బస్తాలు, నాన్ ఆయకట్టులో ఎకరాకు 3నుంచి 4 బస్తాలు వేయడంతో 1.50లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాల్సి వచ్చింది. ఇప్పటి వరకు 80వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం నుంచి రాగా దీన్ని బ్లాక్ చేసి అదనంగా డబ్బులు చెల్లించిన రైతులకు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. దీన్ని మార్క్‌ఫెడ్ యంత్రాంగంతోపాటు వ్యవసాయ శాఖ క్యాష్ చేసుకుంటున్నదనే ఆరోపణలు వస్తున్నాయి. యూరియా కావాలంటే మరొకటి కొనాల్సిందే..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే పాక్షిక సమస్య ఏర్పడ్డ యూరియా కొరత రెండో ఏడాది నాటికి జఠిలమైంది. గడిచిన పదేండ్లలో అవలీలగా మార్కెట్లో లభించిన ఈ ఎరువులు ప్రస్తుతం బ్లాక్ దిశగా కొనుగోల్లు జరుగుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఏదో ఒక ఇతర ఎరువు(ప్రధానంగా పొటాష్) కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో 45కేజీల యూరియా బస్తా రూ.330కి పైనే విక్రయిస్తున్నారు. జిల్లాలో 40 ఎన్డీసీఎంఎస్, 10ఎఫ్‌పీఓ, 70ఏఆర్ఎస్‌కే, 31పీఏసీఎస్‌లు ఈ వ్యాపారం చేస్తూ బాగానే వెనకేస్తున్నట్లు తెలుస్తుంది. ఎమ్మార్పీకి మించి విక్రయం..కేంద్ర ప్రభుత్వం ప్రతి సీజన్‌లో పలు కంపెనీలకు చెందిన యూరియాలో 60శాతం మార్క్‌ఫెడ్‌కు, 40శాతం ప్రైవేటు హోల్ సేలర్స్ ద్వారా సరఫరా చేస్తుంది. యూరియా ఎమ్మార్పీ రూ.266(45 కేజీల బ్యాగ్) ఉండగా పీఏసీఎస్‌లకు అదే ధరకు ఇస్తున్న మార్క్‌ఫెడ్, ఆగ్రోరైతు సేవా కేంద్రం(ఏఆర్ఎస్‌కే), రైతు ఉత్పత్తి కేంద్రాలు(ఎఫ్‌పీఓ), ఎన్డీసీఎంఎస్‌లకు ఎమ్మార్పీ రూ.266తోపాటు ట్రాన్స్‌పోర్ట్ చార్జీలతో కలిపి(రూ.20) అందజేస్తారు. ఇక ప్రైవేటు హోల్‌సేలర్స్‌కు సైతం అంతే స్థాయిలో చెల్లించాల్సి వచ్చినప్పటి ఎమ్మార్పీకే మాత్రమే విక్రయించాలని లేదంటే వద్దని ప్రభుత్వ ఆదేశాలు.పీఏసీఎస్‌లకు బస్తా రూ.266మాత్రమే పడటంతో అధికంగా వారి పేరు మీద ఇండెంట్ పెట్టి ఇతర ప్రైవేటు డీలర్లకు ఇవ్వడం లేదా నేరుగా పెద్ద రైతులకే బస్తాకు రూ.25 నుంచి 35 తీసుకొని విక్రయించడం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక కొందరు ఎఫ్‌పీఓలు, ఏఆర్ఎస్‌కేలు సైతం ఇదే స్థాయిలో అధికార యంత్రాంగానికి చేయూతనిస్తున్నారు. దాంతో లారీకి రూ.10వేల నుంచి రూ. 20 వేల వరకు అదనంగా మార్క్‌ఫెడ్ యంత్రాంగం వసూలు చేసి తలా కొంత పంచుకుంటున్నారట. వీరి అక్రమాలకు అగ్రికల్చర్ ఏఓలు, సెక్షన్ అధికారులు మద్దతు ఇస్తున్నట్లు సమాచారం.ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే చర్యలు తప్పవు జిల్లాలో ఈ సారి వాతావరణ పరిస్థితుల కారణంగా పంటల ఎదుగుదలలో కొంత తేడా వచ్చి యూరియా వాడ కం పెరిగింది. ఈ సీజన్‌లో 70వేల మెట్రిక్ టన్నులకుగానూ 80వేలు రాగా ఇంకా మార్కెట్లో 4,500 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. రైతులు ఎక్కడ కొనుగోలు చేసినప్పటికీ బస్తాకు రూ.266కు మించి ఇవ్వవద్దు. ఎవరైనా అంతకు మించి తీసుకుంటే ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

## విద్యార్థులకు కరాటే బెల్టులు ప్రదానం చేసిన

# ఎమ్మెల్యే బిఎల్ఆర్, సినీ నటుడు సుమన్





**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 28:-** మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్స్ , సర్టిఫికేట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సినీ హీరో, సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు సుమన్ కరాటే నేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్స్ సర్టిఫికేట్స్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా మనలో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు శారీరకంగా మానసికంగా చాలా చురుకుగా ఉంటారని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లకు కరాటే శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆత్మరక్షణ కోసం బాగా సహాయపడుతుందని అన్నారు. ఇలాంటి అద్భుత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మాస్టర్స్ కి కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కె. శంకర్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, ఎం. నర్సిరెడ్డి, గంధం రామకృష్ణ, గాయం ఉపేందర్ రెడ్డి, పి.శరత్, మాలి కాంతరెడ్డి, కరాటే మాస్టర్స్ బుడిద సైదులు, రామకృష్ణ నాయక్, ఎంఈఓ బాలునాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

